08ATP27_08ATP27.qxd 26-12-2025 PM 11:50 Page 1



## భారత కమ్యూనిస్టు పార్టీ కి వందేళ్లు

సోమందేపల్లి డిసెంబర్ 26 ప్రభాత వార్త



జెండా ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళు పూర్తి అయిందని మండల సిపిఐ నాయకులు పేర్కొన్నారు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ ఆవరణలో వందేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ, వందేళ్ల పోరాట ప్రస్థానం 1925లో స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత రాజకీయ చరిత్రలో ఒక కీలకమైన స్తంభం బ్రిటిష్ పాలనలో పేదల కార్మికుల రైతుల ఎదుర్కొన్న అన్యాయాలకు ఎదురుగా నిలిచిన పార్టీగా సిపిఐ ఆవిర్భవించింది స్వతంత్ర పోరాటంలో కార్మిక ఉద్యమాలు రైతు సంఘాలు ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ ప్రజల్లో చైతన్యం గా నింపిందని స్వాతంత్ర అనంతరం కూడా భూమి సంస్కరణలు కార్మికుల హక్కులు ప్రజాస్వామ్య విలువల కోసం సిపిఐ నిరంతరం పోరాడిందని జైలను నిషేధాలను ఎదుర్కొన్నా పార్టీ వెనకడుగు వేయలేదు వందేళ్ల పూర్తి చేసిన సిపిఐ సమానత్వం న్యాయం సెక్యులరిజం లక్ష్యాలతో ముందుకు సాగుతుంది ఎర్రజెండా కింద సాగిన ఈ దశాబ్దాల పోరాటం భవిష్యత్తులో మార్గదర్శం తెలంగాణ భూమి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణాలు బలి కొనింది నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు పోరాడుతుంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బాలస్వామి ,సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి చాంద్ బాషా, అంజనమ్మ ,చేనేత జిల్లా నాయకులు శిలా నారాయణస్వామి, మండల నాయకులు గంగరాజు, మల్లేష్, స్నేలత నగర్ అల్లా బకాష్ ,సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు..

## కనేకల్‌లో ఘనంగా సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

కనేకల్,డిసెంబర్ 26 ప్రభాత వార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 దాటి 101వ వార్షికోత్సవ వేడుకలు అనంతపురం జిల్లా కనేకల్ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కనేకల్ మండల కార్యదర్శి ఎం. గౌస్ పీర్ ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం గౌస్ పీర్ మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడిందని గుర్తు చేశారు. బ్రిటిష్ వలస పాలనలో భారతదేశ సంపదను తెల్లదొరలు దోచుకుని విదేశాలకు తరలిస్తున్న సమయంలో, బానిసత్వంలో నలిగిపోయిన కార్మికులు, రైతులు, బడుగు–బలహీన వర్గాలకు నాయకత్వం అందించిన పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో కమ్యూనిస్టు నేతలు అనేక పోరాటాలు చేసి, ప్రాణత్యాగాలు చేసి దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్రం అనంతరం కూడా సీపీఐ పార్టీ రైతులు, వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, నిరుపేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వస్తోందని అన్నారు. ఈ పోరాటాల ప్రభావంతో కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సీపీఐ పార్టీలో చేరి పార్టీ సిద్ధాంతాలను స్వీకరించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి, ఎస్. బషీర్ అహ్మద్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జే. దాదా పీర్, మండల అధ్యక్షుడు ఎస్. హెచ్. షఫీ, ఆల్ ఇండియా తంజిమ్‌ఎఇన్సాఫ్ కమిటీ నాయకులు కాక్డి జిలాన్ ,నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ శాఖల కార్యదర్శులు, మహిళా సంఘ నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ఘనంగా జిబి శివకుమార్ జన్మదిన వేడుకలు

గుడిబండ డిసెంబర్ 26 ప్రభాతవార్త



జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు వైయస్సార్ విగ్రహం వద్ద వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న జిబి శివకుమార్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ అశ్వత్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మడకశిర పట్టణం మహిళా కార్యదర్శి అంజలి, గుడిబండ పంచాయతీ అధ్యక్షుడు నాగేంద్ర, మాజీ డీలర్ నాగరాజు, పెట్రోల్ బంకు తిప్పేస్వామి, యువ నాయకులు భోజరాజు, నటరాజు, కరిలింగప్ప, సయ్యద్, శ్రీరామప్ప, లోకేష్, హీరేతుర్పి భోజరాజు, నాగమణి, మమత వైకాపా నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి.....

### ఎంపీపీ ప్రమీల మూర్తి, ఎంపీడీవో కమల భాయ్ ఆధ్వర్యంలో ప్రగతి నివేదికలు.

గోరంట్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ.

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ప్రమీల మూర్తి, ఎంపీడీవో కమలా బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండలంలోని పలు శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలు సంబంధిత అధికారులు చదివి వినిపిస్తూ గత మూడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి మరియు చేపట్టబోయే ప్రగతిపై నివేదికలు వినిపించారు. ఈ నిబద్ధంలో ఎంపీపీ ప్రమీల మూర్తి మాట్లాడుతూ ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## వీరబాల దివస్ ప్రసంగాన్ని వింటున్న విద్యార్థులు

పెనుకొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త)



వీరబాల దివస్ ప్రసంగాన్ని వింటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వీరబాల దివాస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసంగాన్ని అందరు విద్యార్థులకు. ఐ ఫ్ ప్యానల్ ద్వారా వినిపించడం జరిగినది. అనంతరం రామచంద్రయ్య మాట్లాడుతూ వీరబాల దివస్ అనేది సిక్కుల 10వ గురువు గురు గోవింద్ సింగ్ జీ యొక్క చిన్న కుమారులైన సాహిబ్జాదా జోరావర్ సింగ్. మరియు సాహిబ్జాదా ఫతే సింగ్ ల త్యాగాన్ని గౌరవించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న జరుపుకునే ఒక రోజు, వీరి ధైర్యసాహసాలు, నిజాయితీని స్ఫూర్తిగా తీసుకుంటూ, భారత ప్రభుత్వం 2022లో దీనిని జాతీయ దినోత్సవంగా ప్రకటించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నరసింహులు, కేశవరెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓ, శివన్న, రవికుమార్, ఆర్ఆర్ సిజయప్రకాష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై ఆర్డిఓ, ఎమ్మార్వో ఆరా

కణేకల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :



యర్రగుంటలో వరి కొనుగోలు కేంద్రం పరిశీలన

కణేకల్ మండలం యర్రగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంత బాబు, కనేకల్ ఎమ్మార్వో బ్రహ్మయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో తూకం, గోణె సంచులు, చెల్లింపులపై వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట వన్నారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి మరియు స్థానిక రైతులు, గ్రామ ప్రజలు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల అగ్నిగుండ ప్రవేశం



ప్రత్యేక అలంకరణలు అయ్యప్ప స్వామి దృశ్యం



అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న అయ్యప్ప మాలాధరులు దృశ్యం

అమరాపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం అయ్యప్ప మాలదరుల అగ్రిగుండ ప్రవేశ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండం నందు అయ్యప్ప మాలదరులు ప్రవేశించి స్వామివారికి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు అయ్యప్ప స్వామి విగ్రహానికి విశేష పూజ నిర్వహించి అనంతరం అగ్నిగుండం వద్ద ప్రత్యేక పూజల అనంతరం అగ్నిగుండంలో వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దీక్షలో ఉన్న అయ్యప్ప మాలదరులుకూడా అగ్నిగుండంలో వెళ్లి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో స్వామివారి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు రామాంజస్వామిమరియు బి ఎల్ అర్ బ్రిక్స్ యజమాని బి ఎల్ ఆర్ వీరక్యాతరాయ స్వామి, బిల్డింగ్ కాంట్రాక్టర్ రాజశేఖర్ స్వామి, మణికంఠ హార్డ్వేర్ యజమాని లింగరాజు స్వామి, మరియు కేంకేర తమ్మరాయప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అగ్నిగుండం కార్యక్రమాన్ని వీక్షించారు

## ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



గోడౌన్‌లో తనిఖీ చేస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఏఒ శ్రీలత

మండల కేంద్రమైన లేపాక్షిలో భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ రసాయన ఎరువుల దుకాణాన్ని శుక్రవారం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఏఒ శ్రీలతలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గోడౌన్‌లోని రసాయనిక ఏరువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు డీలర్ బాలకృష్ణకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించరాదన్నారు. నిర్ణీత ధరకు మాత్రమే రసాయనిక ఎరువులు విక్రయించాలన్నారు. యూరియాను అవసరాన్ని బట్టి రెండు మూడు బస్తాలు మాత్రమే ఇవ్వాలన్నారు. సూచిక బోర్డును దుకాణంలో ప్రదర్శించాలని వారు ఆదేశించారు.

## వైభవంగా నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవం

పావగడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం లాగుతున్న ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్

పావగడ తాలూకాలోని నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది శుక్రవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్.వి వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్ప, మధుగిరి ఎసి గూటూరు శివప్ప, తహశీల్దార్ రవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవాన్ని లాగారు అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు బ్రహ్మ రథోత్సవంపై అరటిపండ్లను వేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.34 కోట్ల వ్యయంతో నూతన దేవస్థాన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ జాతరలో ఆంధ్ర కర్ణాటక నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గాలి మరల ఉద్యోగి మృతి

### ప్రమాదంలో మరొకరికి గాయాలు వరి కోత యంత్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో క్యాంపర్

ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త



మృతి చెందిన మధు

ఉరవకొండ పట్టణ బైపాస్ అనంతపురంబళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాలి మరల కంపెనీలో పనిచేసే కౌకుంట్ల గ్రామానికి చెందిన మధు (35) అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రమాదంలో శ్రీకాంత్ అనే వ్యక్తి గాయపడ్డాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే..ఉరవకొండ నుండి బొలెరో క్యాంపర్ వాహనంలో కౌకుంట్ల వైపుకు వెళుతున్న కౌకుంట్ల గ్రామానికి చెందిన మధు (టెక్నీషియన్), రాకెట్లకు చెందిన శ్రీకాంత్ (డ్రైవర్) ఎదురుగా వచ్చిన వరి కోత యంత్రం వాహనాన్ని బలంగా ఢీకొన్నారు. దీంతో బొలెరో వాహనంలో ఇరుక్కుపోయిన ఇరువురిని స్థానికులతో కలిసి ఉరవకొండ సిఐ బి.మహానంది సిబ్బంది జెసిబి సాయంతో బయటకు తీశారు. వారిని హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మధు పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం మద్యం మత్తు కారణంగానే జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.



గాయపడిన శ్రీకాంత్

## సీనియర్ పాత్రికేయునికి ఆర్థిక చేయుత

పుట్టపర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



బసప్పకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు

గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ బసప్పకు ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా శాఖ తరఫున ఆర్థిక చేయూతను అందించారు. ఈ మేరకు శుక్రవారం పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా సీనియర్ పాత్రికేయులు బసప్ప స్వగృహంలో ఇందుకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి 20 వేల రూపాయల చెక్ ను, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు తమవంతుగా ఐదువేల రూపాయల నగదును అందజేశారు. బసప్ప గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పాత్రికేయుని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చికిత్స పొందిన ఖర్చులను సీఎం సహాయ నిధి నుండి అందిస్తామని ఎలాంటి భయం అక్కర్లేదనీ వారు భరోసా ఇచ్చారు. విలేకరి వృత్తిలో ఎంతో కాలంగా కొనసాగుతూ, అందరి మన్ననలు పొందున్నారని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి ఆయన వైద్యఖర్చులనిమిత్తం ఈమొత్తాన్ని అందజేసినట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.పుల్లయ్య, డి. బాబులు తెలియజేశారు. ఆర్థికంగా, అనారోగ్యంగా, చితికిపోయిన జర్నలిస్టుల వెన్నంటి ఉంటామని, జిల్లాలోని పాత్రికేయులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యులర్ పార్టీలను భూస్థాపితం చేయండి

### హైందవ జాతి పై దుష్ట శక్తులు దాడులు ఏం చేయలేవు హిందువులను కించపరిస్తే తాట తీస్తాం హిందూ ధర్మాన్ని కాపాడాలి : కమలానంద స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కమలానంద భారతి స్వాములు

సోమందేపల్లి, డిసెంబరు26 ప్రభాతవార్త.

హిందూ సోదరులు తమను తామే రక్షించుకోవాలని, సెక్యులర్ పార్టీలను భూస్థాపితం చేయన్నన్నారు గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠం పీఠధిపతి కామాలంద భారతి స్వాములు. సోమందేపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం లో శుక్రవారం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన కమలానంద స్వామి కి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కమలానంద భారతి స్వామి మాట్లాడుతూ దేశం లో ప్రతి చోట హిందువులపై దుష్ట శక్తులు, అసాంఘిక దెయ్యాలు దాడులు చేస్తున్నాయని, హైందవ ధర్మం పాటిస్తున్న హిందూ సోదరులకు రక్షణ కరువైందాన్నారు, మొన్న ఏంఐయం పార్టీ అసదుద్దీన్ ఒవైసీ దేశ ప్రధాని, ఆదిత్యనాథ్ యోగి పై అనుచిత వ్యాఖ్యలు చేసారని, అతని మీద ఎందుకు కేసులు పెట్టలేదని, ఎందుకు జైలుకు పంపలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. అదే విధంగా రాజకీయ నాయకులను, పార్టీలను చుస్తే తనకు కోపం వస్తుందని, వారంతా మనల్ని వాడుకుని వదిలేసేవారే అన్నారు. మన హిందూ సోదరుల శవాలమీద మరమరాలు, ప్యాలలు, శనగలు తినే బతకాలి వాళ్లంతా అన్నారు. ప్రతి హిందూ సోదరుడిని ఎవరు కాపాడరని, మనల్ని మనమే కాపాడుకోవాలి అని శ్రీ కమలానంద భారతి స్వామి పిలుపునిచ్చారు. హిందువులను కించపరిచిన, వారిపై దాడులు చేసినా వారి తాట తీస్తామని హెచ్చరించారు. హిందువుగా జన్మించి హిందువుగా గర్వించు గడపలోని కులం గడప దాటితే హిందువు 100 సంవత్సరాల నుండి హిందువులకు రక్షణగా హిందుత్వం పెంపొందించడంలో పరిరక్షించడంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలకమన్నారు స్త్రీల సంరక్షణ గో సంరక్షణ హిందూ ధర్మ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు చేశారు వేలాది మందికి హిందు బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు పుర ప్రముఖులు ప్రజా ప్రతినిధులు మహిళలు విద్యార్థులు హిందూ బంధువులు అందరూ వేలాదిమంది పాల్గొన్నారు.


## వీర బల్ దివాస్

పరిగి డిసెంబర్ 26(ప్రభాత వార్త ):

సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు మరియు శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రమీల ఆదేశానుసారం సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ శాంత లక్ష్మి సూచనలతో పరిగి మండలం సూపర్వైజర్ లలితమ్మ అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ విభాగం వారు శివలత , వనజాక్షి , ప్రసన్న పరిగి మండల పరిధిలో ఉన్నటువంటి కొడిగిన హళ్లి ఏపీ ఆర్ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల నందు వీర బల్ దివాస్ గురించి సాహిబ్ జాదాల వీరత్వం మరియు ధైర్యానికి ప్రేరణ గురించి దేశం పట్ల భక్తి గురించి పిల్లలకి వివరించడం జరిగింది. వీరబల్ దివస్ కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆత్మవిశ్వాసం ధైర్యం, సత్యం కోసం నిలబడడం వంటి అంశాల గురించి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ బాలలకు పౌష్టికాహారం గురించి మరియు బాల్య వివాహాల గురించి, బాలల హక్కుల గురించి తెలియజేయడం జరిగింది. మండలం ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శేషాచలం , డిప్యూటీ ఎంపీడీవో మనోహర్ పిల్లలకు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ నరేంద్ర పిల్లలకు పాఠశాల నందు చదువు మాత్రమే కాకుండా స్పోర్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు అభినందనలు తెలుపుతూ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అధికారుల చేతుల మీదుగా విద్యార్థులు ఆనంద్, శక్షావలి ,మహమ్మద్ సన, పూర్ణచంద్రారెడ్డి, రితీష్ ,ఉదయ్ కిరణ్ రెడ్డి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలి

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



నినాదాలు చేస్తున్న దృశ్యం

బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని కోరుతూ లేపాక్షి శివాజీ యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హిందూ బంధువులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న హిందువులను అనేక రకాలుగా హింసిస్తున్నారని, ఆడవారిని మానభంగం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ మగవారిని అనేక వందల సంఖ్యలో హతమార్చడం జరుగుతోందన్నారు. భారతదేశంలో బంగ్లాదేశ్‌కు చెందిన ఎంతోమంది జీవనం సాగిస్తున్నారని అయితే భారతీయులు ఏ రోజు కూడా వారిని ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులకు రక్షణగా నిలవాలన్నారు. లేనిపక్షంలో తమ దేశంలో ఉంటున్న బంగ్లాదేశ్‌కు చెందిన వారిని కూడా మేము ఇదే రకంగా చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు బాలాజీ, బీజేపీ సీనియర్ నాయకులు ఆదిమూర్తి, బీజేవైఎం నాయకులు రాజు. ఈశ్వర్, బిజెపి నాయకులు నీరుగంటి అంజి, అవినాష్‌రెడ్డి, సాయికుమార్, జనసేన నాయకులు మల్లికార్జున, లోకేష్, శివాజీ యువసేన పవన్, ప్రవీణ్, వాల్మీకి రాజు, శీన, సజ్జి, పెద్దసంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## డీజిల్ ఎలక్ట్రిక్ లోకో షెడ్ ను తనిఖీ చేసిన.. డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్ రైల్వే : డిసెంబర్ 26 ప్రభాత వార్త



డీజిల్,ఎలక్ట్రికల్ లోకో షెడ్ ను తనిఖీ చేసిన గుంతకల్ డిఆర్ఎం గుప్తా

గుంతకల్ రైల్వే డివిజన్ గుంతకల్‌లోని డీజిల్ ఎలక్ట్రిక్ లోకో షెడ్ ను విపులంగా తనిఖీ చేశారు. షెడ్ లో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల పనులు, షెడ్ యొక్క ముఖ్య పనితీరు సూచికలు (కేపిఐ ను సమీక్షించారు. కేపీ ఐ లలో జరిగిన మెరుగుదలను ప్రశంసించి, ఈ లోకో షెడ్‌ను భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో ఉత్తమతకు ప్రమాణంగా తీర్చిదిద్దేందుకు అధికారులు అందరూ కలసి కృషి చేయాలని సూచించారు. అధికారులు మరియు ఇన్‌చార్జ్ సూపర్వైజర్లతో కలిసి పనితీరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ తనిఖీకి అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌తో పాటు ఇతర శాఖల అధికారులు కూడా హాజరయ్యారు.

## పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణాను అరికట్టండి

### జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 26, ప్రభాతవార్త



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

శ్రీ సత్యసాయి జిల్లా లో పెట్రోల్ మరియు డీజిల్ అక్రమ రవాణా, ఎక్కువ మొత్తము లో అక్రమ నిల్వ పరిమితికి మించి పంపిణీ ని చేయడాన్ని అరికట్టాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో పౌర సరఫరాలు అధికారి, పోలీస్ డిపార్టుమెంటు అధికారి, కమర్షియల్ టాక్స్ అధికారి,రోడ్డు మరియు రవాణా అధికారి, తూనికలు మరియు కొలతలు అధికారి, కాలుష్య నివారణ అధికారి, పెట్రోల్ బంకులకు సంభందించిన సేల్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, సంబంధిత అధికారులందరూ సమిష్టిగా తనిఖీలు నిర్వహించాలని, అనుమతి లేకుండా 2500 కిలో లీటర్లు మించి పెట్రోల్, డీజిల్ ను సరఫరా లేదా నిల్వ లేదా అమ్మిన , ఎటువంటి డాకుమెంట్స్ లేనిచో పెట్రోల్, హై స్పీడ్ డీజిల్ కు సంభందించి న సరఫరా , నివారణ దుష్ప్రవర్తన నిత్య అవసర వస్తువులు చట్టము 2005 ప్రకారము కేసులు నమోదు చేయాలనీ సూచించారు. అంతేకాకుండా ఇందన టాంకర్ లో రవాణాకు పెద్దమొత్తములో పెట్రోల్ మరియు డీజిల్ కు అనుమతి ఉన్నదా, జి.పి.ఎస్ గురించి ఆ వాహనము ను రోడ్డు రవాణా అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఇంధన కల్తీని, పెట్రోల్ బంకు లోని పైప్ లో లికేజి అరికట్టాలని, పెట్రోల్ బంకు తనిఖిలను లీగల్ మెట్ర లాజి, పౌర సరఫరాలు శాఖ వారు కలిసి ముమ్మరము చేయాలన్నారు. కర్ణాటక సరిహద్దు మండలాలు ఐన మడకశిర, పెనుకొండ, తుముకుంట, అగలి, రోద్దము ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా మీద విజిలెన్సు తని ఖీ ని పోలీస్ డిపార్టుమెంటు, గూడ్స్ అండ్ సర్వీసెస్ అధికారులు విలువ ఆధారిత పన్ను ను, ఎలెక్ట్రానిక్ బిల్లులు తనిఖి చేయాలనీ సూచించారు. అక్రమ రవాణా, కల్తీ ని అరికట్టాలని, కేసులు సరైన ఆధారాల తో నమోదు చేయాలనీ ఎటువంటి ఒత్తిడల కు గురి కాకుండా తనిఖీలు చేయాలనీ ఆదేశించారు.

## కందులను ప్రభుత్వ మద్దతు ధర రూ.8వేల కంటే తక్కువకు రైతులు అమ్ముకోరాదు

### జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి(కలెక్టరేట్), డిసెంబరు 26, ప్రభాతవార్త




అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కంది మద్దతుకు ప్రకటించిన రూ. 8 వేలుగా ప్రకటించిందని సొంతలు అంతకంటే తక్కువ ధరకు అమ్ముకో రాదని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధ్యక్షతన మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కంది కొనుగోళ్లపై జిల్లా స్థాయి ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా క్రాప్ రిజిస్ట్రేషన్‌లో నమోదు అయి ఉండాలని, అలాగే తమ వివరాలను సీఎం యాప్‌లో ఆర్బీకేల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. కంది కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, తరచూ వచ్చే నమూనా పరీక్షలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంది కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, నిల్వ, రవాణా వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 8వేల ప్రకారం రైతులకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ అర్చన, ఇంచార్జ్ జేడీఏ కృష్ణయ్య, జిల్లా సహకార అధికారి కృష్ణ నాయక్, డీఆర్‌డీఏ పీడీ నర్సయ్య, డీఎస్ఓ వంశీకృష్ణ, మార్కెటింగ్ అధికారి మూర్తి, ఎస్‌డబ్ల్యుసి వేర్‌హౌసెస్ అధికారి హుస్సేన్, డీసీఎంఎస్ ఇంద్రసేనారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో ఘనంగా “వీరబాలదివస్“కార్యక్రమం

తాడిమర్రి డిసెంబర్ 26 (ప్రభాతవార్త)



కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీష్ బాబు

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “వీరబాల దివాస్“ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షుడు దేవా రావెన్నావరాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలనుసారము ముఖ్య అతిథిగా ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశం కోసం, ధర్మం కోసం, ప్రాణ త్యాగానికి సిద్ధమై మొగలు ల చేతిలో సజీవ సమాధి కాబడిన సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ మహారాజు వీర పుత్రులు శ్రీ పతే సింగ్, శ్రీ జోరవర్ సింగ్ త్యాగాలకు గుర్తుగా జరుపుకునే “వీర బాల దివాస్“ సందర్భంగా వారి త్యాగాలను పరాక్రమాన్ని గుర్తు చేస్తుందని విద్యార్థిని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంకా నాగార్జున, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, ఆనంద్, గోవిందు గంగులప్ప, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 26-12-2025 PM 10:41 Page 1



## స్వల్పంగా పెరిగెన రైల్వే చార్జీలు..

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 26 ప్రభాత వార్త

ప్రయాణికుల రైలు సేవల కోసం చార్జీలు ఈనెల 26 నుంచి అమలులోకి రైల్వే ఛార్జీలు సవరించాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. రైలు ప్రయాణికుల చార్జీలు ఈ విధంగా ఉన్నాయి. సింగల్ రైలు ప్రయాణానికి సీజన్ టికెట్లకు పాత చార్జీల్లో ఎలాంటి మార్పు లేదు ఆర్డినరీ సెకండ్ క్లాస్ లలో రైలు ప్రయాణంలో 215 కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి చార్జీలను పెంచలేదు. 216 కిలోమీటర్ల నుంచి 750 కిలోమీటర్ల వరకు 5 రూపాయలు, 751 కిలోమీటర్ల నుంచి 1250 కిలోమీటర్లు 10 రూపాయలు, 1251 కిలోమీటర్ నుంచి 1750 కిలోమీటర్ల వరకు 15 రూపాయలు,1751 కిలోమీటర్ నుంచి 2250 కిలోమీటర్ల వరకు 20 రూపాయలు, స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఒక పైసా, మరియు సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ లకు 2 పైసలు చొప్పున పెంచారు. ఏ/సీ చైర్ కార్ ఏ/సీ త్రీ టైర్ ఏ/సి టూ టైర్ ఏ/సీ ఫస్ట్ క్లాస్ లకు 2 పైసలు చొప్పున పెంచినట్లు తెలిపారు. నాన్ ఏ/సీ ట్రైన్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్, మొదటి తరగతి,. ఏ/సీ చైర్ కార్, ఏ/సీ త్రీ టైర్ ఏ/సి టూ టైర్ ఏ /సి ఫస్ట్ క్లాస్ లకు రెండు పైసలు పెంచారు.మరికొన్ని రైళ్ల తేజస్,రాజధాని, శతాబ్ది, దూరంతో, వందే భారత్ హంసఫర్, అమృత్ భారత్ తేజెస్ మహామన, గతిమన్, అంతోద్య,గరీబ్ రథ్ జన శతాబ్ది, యువ ఎక్స్‌ప్రెస్,నమో భారత్, రాపిడ్ రైలు,వంటి రైలు సర్వీసులకు సంబంధించి పెంచిన కొత్త చాజులు పెంపుదనకు సంబంధించిన చార్జీలు త్వరలో విడుదల చేస్తున్నట్లు రైల్వే బోర్డు తన ఆదేశాల్లో పేర్కొంది. రిజర్వేషన్ ఫీజు, సూపర్‌ఫాస్ట్ సర్‌చార్జ్ వంటి ఇతర చార్జీలలో మార్పు లేదు. (బిలీగి) జి ఎస్ టి యథాతథంగా కొనసాగుతుంది అని తెలిపారు. ఇప్పటికే పాత టికెట్ (సవరణకు ముందు) చార్జీలతో జారీ చేసిన టిక్కెట్లకు సవరించిన చార్జీలు వర్తించవు. 26తేదీ న లేదా ఆ తర్వాత జరగనున్న ప్రయాణానికి సంబంధించిన అలాంటి టిక్కెట్లపై చార్జీల తేడాను రిజర్వేషన్ చార్ట్‌లో చూపించరు. అయితే, 26 తేదీ ఆ తర్వాత రైలులో లేక స్టేషన్లలో టికెట్ తనిఖీ సిబ్బంది ద్వారా జారీ చేయబడే కొత్త టిక్కెట్లకు సవరించిన చార్జీలే వసూలు చేయబడతాయి.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



కేశమ్మ భౌతిక కాయంకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం మండలం సిద్దారాంపురం గ్రామంలో మాజీ కన్వీనర్ వెంకట నారాయణ రెడ్డి పిన్నమ్మ మృతి కేశమ్మ మృతి చెందడంతో శుక్రవారం ఆమె అంత్యక్రియలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. కేశమ్మ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేశమ్మ ఆత్మకు శాంతిని చేకూరాలని దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, గంగాధర్, రవి,వెంకట నారాయణ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రత్నమ్మ నరసింహామూర్తి ని సన్మానించిన సింగల్ విండో డైరెక్టర్

అమరాపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం సీనియర్ టిడిపి నాయకుడు కె నరసింహామూర్తి సతీమణి రత్నమ్మను శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ టిడిపి అధిష్టానవర్గం ప్రకటించడంతో అమరాపురం మండల సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ శుక్రవారం జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహామూర్తిలను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి తమ్మడేపల్లి హెచ్ హనుమంతరాయ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహామూర్తి స్వగృహం వద్ద శుక్రవారం ఘనంగా శాలువా పూలమాలలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు విచ్చేసి నూతన ఉపాధ్యక్షురాలు ని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సూర్యనారాయణస్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు

-రూ.లక్ష విలువ చేసే బండలు అందించిన భక్తుడు

ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త



ఆలయానికి దాతలు సమకూర్చిన బండల దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ సూర్యనారాయణ స్వామి ఆలయంలో బండ్ల పరుపు పనులకు స్వామి వారి భక్తుడు లక్ష రూపాయలు విలువచేసే బండలను అందించాడని ఆలయ కమిటీ ఛైర్మన్ చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్, సుధాకర్ శుక్రవారం తెలిపారు. ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. దాతల సహకారంతో ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని వారు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సుబ్రమణ్యేశ్వరస్వామి రథోత్సవం

ధర్మవరంటౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త



పట్టణంలోని ఎస్ఎల్వీ మార్కెట్లోగల సుబ్రమణేశ్వర నాగదేవతల ఆలయంలో రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఆలయ అర్చకులు విజయకుమార్ శర్మ సుబ్రమణ్యేశ్వర నాగదేవతలకు ప్రత్యేక పూజలుచేశారు. పాలాభిషేకం వెండి కవచ సమర్పణ రథోత్సవం ప్రారంభమైంది. అనంతరం ప్రత్యేకంగా అలంకరించబడిన రథంపై సుబ్రమణ్యేశ్వర స్వామిని ఉంచి ఊరేగించారు. ఈ రథోత్సవంలో చెక్కభజన, అయ్యప్పభక్తుల పాటలు, నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

← రథంపై ఆశీనులైన సుబ్రమణ్యస్వామి

## ప్రజా సమస్యలే అజెండగా.. పోరాటాలే ఊపిరిగా వందేళ్ళ ప్రస్థానం..!

-1925లో ఆవిర్భవించి స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసిన ఏకైక పార్టీ సీపీఐ

-సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

-బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై ఉద్యమాలు అవసరమని వ్యాఖ్య

ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త



సీపీఐ జండాను ఆవిష్కరిస్తున్న పార్టీ సీనియర్ నాయకుడు గెన్నే మల్లేసి



సభలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

ప్రజా సమస్యలే అజెండాగా, పోరాటాలే ఊపిరిగా సీపీఐ వందేళ్ళ ప్రస్థానం కొనసాగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి అన్నారు. సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవన్‌లో ఘనంగా జరుగగా ఆయనతో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీప్రసాద్, సీనియర్ నాయకులు అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత పార్టీ కార్యాలయం ముందు సీపీఐ జండాను సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ 1925లో ఆవిర్భవించిన సీపీఐ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించి ప్రాణ త్యాగాలు చేసిందన్నారు. నాటి నుండి నేటి వరకు పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా వారి సమస్యల పరిష్కారమే అజెండాగా ఎన్నో ఉద్యమాలను చేపట్టి విజయాలను సాధించిందన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలను బలవంతంగా ప్రజలపై రుద్దుతూ మత విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు. ఎన్నికల కమీషన్ లాంటి రాజ్యాంగ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అంటరానితనం, కుల వివక్షత కొనసాగుతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, పీపీపీ విధానమంటూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తుండటం దారుణమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, నాయకులు సుల్తాన్, హసేన్ బాషా, నాగేంద్ర, సంగప్ప, రమణప్ప, అశ్వర్థమ్మ, శ్రీధర్, బండయ్య, బసవరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, సుధాకర్ పాల్గొన్నారు.

## జిల్లాయాదవ మహాసభను విజయవంతం చేయండి



సమావేశమైన యాదవ సంఘం నాయకులు

సోమందేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో గణేష్ సర్కిల్ సాయి ఆరం కళ్యాణ మండపం నందు ఆదివారం జరుగుతున్న జిల్లా యాదవ మహాసభను విజయవంతం చేయండి అంటూ శ్రీ వేణుమాధవ్ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సంఘం మండల నాయకులు శ్రీకృష్ణుడి గుడి ప్రాంగణంలో సమావేశమై ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యాదవుల ఐక్యత నిరూపణ ,రాజకీయ వాటా తదితర విషయాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి జిల్లా కమిటీ పిలుపుమేరకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయడానికి కదలి రావాలని కోరారు ఈ సమావేశానికి ముఖ్యులుగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు లాక వెంగళరావు యాదవ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండమల తిప్పేస్వామి యాదవ్, అన్న రామచంద్ర యాదవ్, రఘువీరా రెడ్డి, తదితరులు హాజరవుతున్నారని జిల్లాలో యాదవుల జనాభా నిరూపణ గా ఉండాలని ప్రతి కుటుంబం నుండి అందరూ రావాలని పిలుపునిచ్చారు హాజరై తమ ఐక్యతను చాటుకొని చేయి చేయి కలుపుదాం ఐక్యతను సాధిస్తూ తమ హక్కులను సాధించుకోవడం కోసం ఉద్భవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు రండి కదలి రండి మహా సభను విజయవంతం చేద్దాం ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు, మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అమరప్ప యాదవ్,ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్ ,మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, ప్రచారం కార్యదర్శి రమేష్ యాదవ్ ,యూత్ అధ్యక్షులు మైలార్ యాదవ్, యూత్ ప్రచారం కార్యదర్శి నాగరాజు యాదవ్, ఉపేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ ఏసిన తహాశీల్దారు, ఏఓ

అగళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



దుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

తహాశీల్దారు సుబ్బారావు, ఏఓ నాగరాజు శుక్రవారం ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షిర్డిసాయి ట్రేడర్స్, నర్సాంబుది రైతుసేవా కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న ఎరువులను, మందులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులను మందులను నిర్థిష్టమైన ధరలకు అమ్ముతున్నారా లేదా, అమ్మిన వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఎరువుల ను సరైన ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారా లేదా అన్న అంశంపై తనిఖీ చేసి, అక్కడున్నరైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎరువుల షాపుల యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన రేటుకే అమ్మాలని, ఆన్‌లైన్‌లో ఈ పాస్ నమోదు చేయాలని రిజిస్టార్‌లో కూడా అప్‌లోడ్ చేయాలని అలా చేయని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా రైతులు కూడా సిఫార్సు చేసిన మేరకు పంటలను బట్టి, పంట దశను బట్టి మాత్రమే యూరియా, ఇతర ఎరువులను వాడాలని నానో యూరియా, నానో డిఎపిని వాడాలని దానిని గురించి రైతుకు అవగాహన కల్పించారు. ప్రైవేట్ షాపులోనూ, సొసైటీల్లోను, అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల ఇండెంట్ పెట్టడం జరిగిందని, అన్ని రైతు సేవా కేంద్రాలకు యూరియా వస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రబీ సీజన్‌లో వేరుశనగ, మొక్కజొన్న, రాగి, పశుగ్రాసం, మల్బరి, కూరగాయలు, ఇతర పంటల సాగు చేస్తున్నారని ఆ పంటల విస్తీర్ణాన్ని బట్టి పంటలకు ఏ దశలో ఎంత అవసరం అవుతుందో ఆ దశకు అనుగుణంగా ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## సకాలంలో యూరియా అందించాలి

రామగిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మండలంలో ఎరువుల దుకాణాల్లో యూరియా వచ్చినప్పుడు వాటిని సకాలంలో రైతులకు అందించాలని ఆర్డిఓ మహేష్, వ్యవసాయశాఖ ఏడిఏ లక్ష్మానాయక్ తెలిపారు. శుక్రవారం కుంటిమద్దిలోని అమ్మఫర్టిలైజర్ దుకాణంతోపాటు పేరూరు గ్రామంలోని మనగ్రోమోర్ సెంటర్‌ను తదితరవాటిని ఆర్డిఓమహేష్, వ్యవసాయశాఖ ఏడిఏ లక్ష్మానాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆ దుకాణాల ముందు ఉండాల్సిన స్టాకు జాబితాను ఈ పాస్ మిషన్‌కు ఫిజికల్ స్టాక్ సరిసమానంగా ఉండాలన్నారు. అదే విధంగా పోలేపల్లి గ్రామంల రబీసీజన్‌కు సంబంధించి ఈ పంట నమోదు చేస్తున్న రైతులతో మాట్లాడి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఓ వ్యవసాయ అధికారి కవిత, డిప్యూటీ తహాశీల్దార్ శంకర్ పాల్గొన్నారు.

## పెనుకొండ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

పెనుకొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త)



అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య

పెనుకొండ పట్టణము లోని ఎక్స్ఛేంజ్ స్టేషన్ ను డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్, పెనుకొండ ఎక్సైజ్ స్టేషన్ ను శుక్రవారం తనికి చేశారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ పెనుకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కర్ణాటక మద్యం సరఫరా కాకుండా చూడాలని , సరిహద్దు వెంబడి పటిష్టమైన నిఘా పెంచి,అక్రమ మద్యం ప్రవేశించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మద్యం వ్యాపారులు సమయపాలన పాటించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయాలని తెలిపారు.ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సృజన్ బాబు. ఎస్సై రాజశేఖర్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ఆడిట్‌కు రంగం సిద్ధం

అవినీతిని వెలికి తీసేందుకే పనులపై ఆడిట్ ఏపీవో ఓబుళ్లప్ప

రొళ్ల, డిసెంబర్ 26ప్రభాతవార్త:



ఏపిఓ ఓబుళ్లప్ప

ఉపాధి హామీ పథకంలో అవినీతి జరగకుండా,జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే ఈనెల 29 నుంచి రొళ్ల మండల వ్యాప్తంగా ఉపాధి హామీలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని ఏపీఓ ఓబుళ్లప్ప తెలిపారు.మండలంలో గత 2024 25 వరకు జరిగిన 1332 పనులకు గాను మండలంలో 10 గ్రామపంచాయతీలలో గత రెండేళ్లకు సంబంధించి ఉపాధి హామీ పనుల ద్వారా రూ..6.7 కోట్లు, ఖర్చు చేసినట్లు చెప్పారు.వాటికి సంబంధించిన రికార్డులను ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఎస్ఆర్పీ, డీఆర్పీలు సోమవారం నుంచి ఆడిట్ నిర్వహించేందుకు గ్రామాలకు వెళ్లనున్నారు. ఆడిట్ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలను కలిసి జరిగిన పనులపై విచారణ చేయనున్నారు. జాబ్ కార్డులు, ఖాతా పుస్తకాలను పరిశీలించి, కూలీ డబ్బు అందుతున్న తీరును తెలుసుకుంటారు. తదుపరి సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో తిరుగుతూ చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను ప్రజావేదికలో వెల్లడించనున్నారు.

## సాగు భూమికి పట్టా ఇవ్వాలని రైతు ఆవేదన

గుడిబండ డిసెంబర్ 26 ప్రభాతవార్త



సాగు భూమిని పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలోని గుడ్డదహళ్లి తండాకు చెందిన హిరియానాయక్ అనేరైతు తాము సాగు చేస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని రెవిన్యూ అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ మా స్వగ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్న 790 సర్వే నంబర్ లో రెండు ఎకరాల 30 సెంట్లు భూమికి పట్టా మంజూరు చేయాలని తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు. గతంలో చాలాసార్లు డి పట్టా మంజూరు కొరకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదని ఈ విషయమై ప్రజా పరిష్కార వేదికలో విన్నవించుకున్నామని కానీ ఇంతవరకు ఎలాంటి డీ పట్టా మంజూరు చేయలేదని రైతు హిరియా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో విఆర్ఓ రామప్ప, సర్వేయర్ రవికుమార్ రైతు సాగు చేస్తున్న భూమిని పరిశీలించి రైతుకు డిపట్టా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.

## కూటమి ప్రభుత్వంలో అరాచకాలు

దళితులపై దాడి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహామూర్తి

తాడిమర్రి డిసెంబర్ 26 (ప్రభాతవార్త)




బాధితుడిని పరామర్శిస్తున్న వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు

మండలం పరిధి లోని పుల్లంపల్లిలో దళితులపై జరిగిన దాడే కూటమి ప్రభుత్వములో శాంతి భద్రతల క్షీణించాయని అనడానికి ఉదాహరణ అని జిల్లా వైయస్సార్ సిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు నరసింహామూర్తి అన్నారు. దళితులను కాళ్లతో తన్నుతో చెప్పలతో కోడుతూ దాడి చేసిన కూటమి నాయకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన వారిలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహామూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శులు చిన్నప్ప, రఘు,ధర్మవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాకే నారాయణస్వామి, నరసింహుడు, గంగాధర్, కులాయప్ప తదితరులు బాధిత కుటుంబానికి వైయస్సార్ సిపి ఎస్సీ సెల్ విభాగం రక్షణగా ఉంటుందని తెలిపారు.

## వీర పుత్రుల త్యాగాలపై... విద్యార్థులకు లఘుచిత్ర ప్రదర్శన

-గోరంట్లలో బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో...వీరబాల దివస్ కార్యక్రమాలు

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త



ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గోరంట్ల మండలంలో సిక్కుల గురువు గురు గోవిందసింగ్ కుమారులైన ఫతేసింగ్, జోరవర్ సింగ్ ల గురించి భారత ప్రభుత్వం వీర బాల దివాస్‌గా దేశం కోసం ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన వీర పుత్రులు వారి త్యాగాల గురించి దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ గురించి ప్రతి ఒక్కరికి తెలియాలని వీర బాల దివాస్‌గా శుక్రవారం గోరంట్ల పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్‌శేఖర్ నాయకత్వంలోఘనంగా నివాళి అర్పించడం జరిగింది. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వీర బాలుల గురించి వారి చరిత్ర గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, భజంత్రీ శంకర్, కాటేపల్లి నరేష్, వానవోలు బాలకృష్ణ, జయరాంనాయక్, నరసింహులు, జెకెజగన్, వెంకటేష్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, పార్వతిబాయి, శాంతమ్మ, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

గుంతకల్లు, డిసెంబర్ 26 ప్రభాతవార్త



నాగలక్ష్మికి కుట్టుమిషన్ అందజేస్తున్న నాయకులు

కావలి పాలేగార్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓ నిరుపేద కుటుంబానికి అర్థిక చేయూత నందించి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని భాగ్యనగర్ లో నివాసముంటున్న నాగలక్ష్మి భర్త గత కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో కుటుంబం గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న పాలేగార్ల సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం 40 వేల రూపాయల నగదు, కుట్టుమిషన్, 100 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.జనార్ధన్‌నాయుడు, పి.త్రిభువన్‌రాజు, కె.బాలకృష్ణ, కె. నారాయణస్వామి, రవీంద్ర, బాల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు

గుత్తి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



సిపిఐ కార్యకర్తలు ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ శత వార్షికోత్సవం పురస్కరించుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు డానియల్ పతాకావిష్కరణ గావించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం సిపిఐ పార్టీ అండగా నిలుస్తూ పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజు, మండల కార్యదర్శి రామదాసు, నియోజకవర్గ కార్యదర్శి రమేష్‌బాబు, సహాయ కార్యదర్శి వెంకటరాముడు, నాయకులు మహమ్మద్, నజీర్, మధుసూదన్‌రావు, రామాంజి, సురేష్, బాష, రామకృష్ణ, షఫీ, ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మండల కేంద్రమైన లేపాక్షిలో మండల సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ 100వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నీలం సంజీవ రెడ్డినగర్‌లో నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆ పార్టీ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా ఐదు కళ్ళు సదాశివనగర్‌లో సిపిఐ జిల్లా నాయకుడు శివప్ప పార్టీ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా వికె నగర్‌లో మండల కార్యదర్శి గౌతమ్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుల్జారు, రోజా, జగదీష్, సిద్ధప్ప, నాగరాజు, సుమన్, ఏఐటియుసి మండల నాయకులు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ

గుడిబండ డిసెంబర్ 26 ప్రభాతవార్త



అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంఎల్సీ

మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామికి గణపతి పూజ,మండల పూజ , హోమం, తదితర పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, తెదేపా క్లస్టర్ ఇంచార్జీలు చిత్రశేఖర్,బాలేపల్లి రాజు, ఎంపిడిఓ రామారావు,బేగార్లపల్లి రవికుమార్,సన్నమారప్ప పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ

పరిగి డిసెంబట్ 26 ( ప్రభాత వార్త ):



భూమి పూజ లో పాల్గొన్న టీడీపీ మండల నాయకులు

సత్య సాయి జిల్లా పరిగి మండలంలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి సవిత ఆదేశాల మేరకు పెద్దిరెడ్డిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం ఓవర్ హెడ్ నిర్మాణానికి టిడిపి తెలుగు యువత జిల్లా కార్యదర్శి డీఎన్ ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణంతో గ్రామ ప్రజలు నీటి సమస్య తీర్చాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పరిగి మండలం కన్వీనర్ ఎస్ ఎన్ గోవిందరెడ్డి, బాలాజీ,వెంకటేష్, సంజీవరాయప్ప, పంచాయతి కన్వీనర్ గంగాధర్, జూలా రెడ్డి, వార్డ్ మెంబర్ అక్కులప్ప, ప్రవీణ్ రెడ్డి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 26-12-2025 PM 10:42 Page 1



# ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన వీర్ బాలలు...నేటి తరానికి ఆదర్శం

- సత్యం ధర్మం కోసం నిలబడిన వీర్ బాలల ధైర్యం అపూర్వం హరీశ్ బాబు
- రైల్వే పాఠశాలలో ఘనంగా వీర్ బాల్ దివాస్



మాట్లాడుతున్న నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు

ధర్మవరంటౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త

ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన వీర్ బాలలు నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రైల్వే బాలుర ఉన్నతపాఠశాలలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు... గురుగోబింద్ సింగ్ జీ సాహిబ్జా దాలైన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేహ్ సింగ్ లు అత్యంత చిన్నవయస్సులోనే ముఘల్ పాలకులు చేసిన అమానుష ఒత్తిళ్లను దిక్కరించి మతాంతరం చేయకుండా ధర్మం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన వారి ధైర్యం ప్రపంచ చరిత్రలోనే అరుదైనదని అన్నారు.వీర బాలలు చేసిన త్యాగం కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి, ధైర్యం, త్యాగభావననునాటే శాశ్వత ఆదర్శమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆదినారాయణ, విజయ్, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర,మైనార్టీనాయకులు నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించిన ఖబరస్తాన్ కమిటీ

- తోడ్పాటునందించిన పలువురు సామాజిక సేవకులు

ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త



ఖబరస్తాన్‌లో అబ్దుల్లాకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

వలస వచ్చి అనారోగ్యంతో మృతి చెందిన పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముండే నిరుపేద ముస్లిం అబ్దుల్లా (65) అనే వృద్ధుడికి ఖబరస్తాన్ కమిటీ శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించగా పలువురు సామాజిక సేవకులు తోడ్పాటు నందించారు. సత్యసాయి జిల్లా కొత్తచెరువుకు చెందిన అబ్దుల్లా కొన్నేళ్ల క్రితం ఉరవకొండకు వచ్చి ఇక్కడే కూలి పనులు చేసుకొంటూ కుటుంబాని పోషించుకొంటున్నాడు. ఈక్రమంలోనే అతను గురువారం రాత్రి అనారోగ్యంతో చనిపోయాడు. రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద వాడైన అబ్దుల్లాకు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉండగా అతని అంత్యక్రియలు సైతం చేయలేని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు జమీల్ (ఫర్నీచర్ షాపు), లెనిన్‌బాబులు స్పందించి విషయాన్ని ఖబరస్థాన్ కమిటీకు తెలియజేయగా వారి సహకారంతో స్థానికంగా ఇస్లాం సంప్రదాయంలో అంత్యక్రియలు పూర్తీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖబరస్తాన్ కమిటీ సభ్యులు ఫకృద్దీన్, యునూస్, పీరుసాబ్, అబుసాలెహ, ఆర్.ఎం.పి.శర్మస్, కార్పెంటర్ అన్వర్, శర్మస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీతో ఎముకలు, కండరాల సమస్యలకు పరిష్కారం

- నిమ్స్ ఫిజియోథెరపీ సీనియర్ వైద్యులు డాక్టర్ రమేష్

ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ రమేష్

ఫిజియోథెరపీతో గాయాలు, అనారోగ్యాలు, అంగవైకల్యాలతో బాధపడే వారికి చికిత్సనందించి సమస్యలను పరిష్కరించవచ్చని నిమ్స్ ఫిజియోథెరపీ సీనియర్ వైద్యులు డాక్టర్ రమేష్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ పావని అధ్యక్షతన ఫిజియోథెరపీ వైద్యంపై శిక్షణా కార్యక్రమం జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఫిజియోథెరపీతో వ్యాయామాలు, మసాజ్‌లు, వేడి చికిత్స, రోగి విద్య ద్వారా నొప్పిని తగ్గించి కండరాల బలాన్ని, చలనశీలతను మెరుగుపర్చవచ్చని తెలిపారు. ఫిజియోథెరపీ వైద్యంతో పక్షవాతం వంటి సమస్యలతో బాధపడేవారిలో సైతం కదలికలు తీసుకురావడం జరుగుతుందని, దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పీ/సీహెచ్‌వోలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ లో భాగంగా పల్లెలకు ఫుడ్ కార్ట్స్ పంపిణీ

- ఈవోపీఆర్డి చంద్రమోళి

కనేకల్లు డిసెంబర్ 26 ప్రభాతవార్త



చెత్త సేకరణని పరిశీలిస్తున్న ఈవోపీఆర్డి చంద్రమోళి

కనేకల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం నుండి ఫుడ్ కార్ట్స్ (చెత్త సేకరణ బండ్లు) తెప్పించి పంపిణీ చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమోళి తెలిపారు. గ్రామాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్తను సేకరించి శుభ్రంగా నిర్వహించేందుకు ఈ ఫుడ్ కార్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కనేకల్ మండల పరిధిలోని గ్రామాలతో పాటు, ఇక్కడి నుంచి రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలానికి కూడా ఫుడ్ కార్ట్స్ పంపిస్తున్నామని చంద్రమోళి తెలిపారు. గ్రామస్థులు స్వచ్ఛతపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు.స్వచ్ఛమైన గ్రామాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, అందరూ కలిసి శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైభవంగా అయ్యప్పస్వామి భజనమందిరం 21వ వార్షికోత్సవం

ధర్మవరంటౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త



అయ్యప్పస్వామి పూజల్లో పాల్గొన్న ఆలయ అభివృద్ధికమిటి సభ్యులు

పట్టణంలోని గాంధీ నగర్ నాగులకట్ట వీధిలో వెలసిన అయ్యప్ప స్వామి భజన మందిరం 21వ వార్షికోత్సవాన్ని ఆలయ అభివృద్ధికమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆలయ భజన మందిరంలో ఉదయం మహాగణ పతిపూజ, శ్రీలక్ష్మీ అష్టోత్తరం, శ్రీసుబ్ర మణ్యం స్వామి పూజ తదితర పూజా కార్యక్రమా లను నిర్వహించారు. ఉదయం 11గంటల నుంచి భజన కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మహామంగళహారతి, సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను పంపిణీచేశారు.భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని భక్తులకు అయ్యప్పస్వామిని దర్శించుకుని పూజలు చేయించారు. అన్నదానకార్యక్ర మాన్ని ఆలయ అబివృద్ధికమిటి సభ్యులు చేపట్టారు. ఈ కార్యక్రమం లో అభివృద్ధికమిటి అధ్యక్షులు గడుపూటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మామిళ్ల లక్ష్మీనారాయణ, మేరవ వెంకటరాముడు, పామిశెట్టి చౌడయ్య, ప్రధానకార్యదర్శులు ఉడుముల లోక్‌నాథ్, రాయంకులచంద్ర మోళి, కోశాదికారి గుర్రం నేత్రానంద, కార్యదర్శులు రాజేశ్, రాప్తాటి రవి, గుండాచిన్న నారాయణ, కార్యవర్గసభ్యులు పుట్లూరు నరసింహులు, గుద్దిటి రాయుడు, యల్లపు లక్ష్మీనారాయణ, చింతా నరసింహులు పాల్గొన్నారు.

# అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టి అరెస్టు చేయడం దారుణం

- సీపీఎం ప్రాంతీయ, మండల కార్యదర్శులు ఎ.రంగారెడ్డి, ఎన్.మధుసూదన్

ఉరవకొండ, డిసెంబరు 26 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పల రాజుపై పీడీ యాక్ట్ పెట్టి అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు నిదర్శనమని సీపీఎం ప్రాంతీయ, మండల కార్యదర్శులు ఎ.రంగారెడ్డి, ఎన్.మధుసూదన్ వాపోయారు. పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎ.రంగారెడ్డి, ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్ర హోంశాఖ మంత్రి అనీత నియోజకవర్గంలో బల్క్‌డ్రగ్ ఫ్యాక్టరీ కొరకు రైతుల భూములను నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం లాగేసుకోవడానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమ నేత అప్పలరాజుపై పీడీ యాక్ట్‌పెట్టి అరెస్టు చేయడం అక్రమం అన్నారు. అయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాడే వారిపై పీడీ యాక్టులు పెట్టి అరెస్టు చేయిస్తున్న దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఏడాదికి రెండు మూడు పంటలు పండే భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి రైతుల నుండి కారుచౌకగా భూములు లాగేసుకోవడం దారుణమన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

# ఉద్యమ నేతపై పీడీ యాక్టా

అప్పలరాజును తక్షణమే బేషరతుగా విడుదలచేయాలి





విలేఖరులతో మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సీఐటీయూ నాయకులు

ధర్మవరంటౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త

ప్రజా ఉద్యమ నేత, అనకపల్లి జిల్లా సీపీఎం నాయకులు అప్పల రాజుపై పీడీ చట్టం బనాయించి అరెస్టు చేయడం బావ్యం కాదని తక్షణమే ఆయనను బేషర తుగా విడుదలచే యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక రైతుసంఘం కార్యాలయంలో శుక్రవారం రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న. శ్రామిక కర్షక సంఘం జిల్లా నాయకురాలు దిల్షాద్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మండల నాయకులు ఎల్ ఆదినారాయణలు విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అప్పలరాజు అరెస్టును. తీవ్రంగా ఖండించారు. అనంతరం జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ.. గుండాలు, రౌడీషీటర్లు, ఆడపిల్లలను అమానుషంగా కబళించే మానవ మృగాల పై సైతం పెట్టని ఈ చట్టాన్ని ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే అప్పలరాజుపై బనాయించడాన్ని ఆయనతప్పు బట్టారు. 20 సంవత్సరాల నుంచి ప్రజల కోసం అప్పలరాజు ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. రైతు సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి అప్పలరాజు అన్నారు. ఆయనపై పెట్టిన19 కేసుల్లో 13 కేసులను కోర్టు రద్దు చేసిందని గుర్తుకు చేశారు.గంజాయి, ఎర్రచందనం స్మగ్లర్ల మీద, భూ తగాదాల్లో తలదూర్చివేలాది కోట్ల రుపాయిలు సంపాదిస్తున్న వారిమీద, సైబర్ నేరాల చేసే వాళ్లమీద పెట్టాల్సిన పీడీ చట్టాన్ని ప్రజా ఉద్యమాలు చేసే అప్పలరాజుపై పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.

# మండల పింఛనర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా హెచ్ బుడెన్ సాబ్

అమరాపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త



నూతన పెంన్షనర్స్ కమిటీ నాయకులు దృశ్యం

అమరావురం మండల పింఛనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా హెచ్ బుడెన్ సాబ్ ను ఎంపిక చేసినట్లు తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్ గణపతి, కార్యదర్శి ఫక్రుద్దీన్ ,సత్యనారాయణ చారి టీ రంగప్ప లు తెలిపారు. అమరాపురం మండల నూతన పించనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎల్ నాగప్ప, కార్యదర్శిగా నిజాముద్దీన్, జైన్ సెక్రటరీలు టి మహబూబ్ జాన్, బసవలింగప్ప, కోశాధికారిగా హేమావతి ఎం.నాగరాజు, గౌరవ అధ్యక్షుడిగా కె నరసింహప్ప లు ఎంపిక చేసినట్లు తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు. అదేవిధంగా ఈసీ మెంబర్లుగా ఎం రామన్న, బి వీరకేతరయప్ప, భద్రాచలం, జీఎం భాష, ఎస్ . టీ.గుజ్జారప్ప, కే లింగప్ప తదితరులను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పింఛను సమస్యలపై ఎల్లవేళలా అందుబాటులో ఉండి పరిష్కారం కోసం కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు హెచ్ బుడెన్ సాబ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి తాలూకా కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# చిలకం మధుసూధన్‌రెడ్డి నివాసంలో అయ్యప్పస్వామి పూజలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త



చిలకం మధుసూధన్‌రెడ్డి నివాసంలో అయ్యప్పపూజ నిర్వహిస్తున్న దృశ్యం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి నివాసంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి చిత్రపటానికి వివిధ రకాల పూలలతో అలంకరించి పూజలు చేశారు.అనంతరం అయ్యప్పమాలదారులు అయ్యప్ప భజనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి చిలకం మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులతోకలిసి రూ.1లక్ష విరాళాన్ని గురుస్వామి విజయ్ కుమార్ కు అందజేశారు.

# 30న లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి

ధర్మవరంటౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ అడహక్ కమిటి చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్, ఈఓ వెంకటేశులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, మద్యాహ్నం 2 30 గంటల నుండి దక్షిణ ద్వారా ప్రవేశం కల్పించడంజరుగుతుందన్నారు. 31న శ్రీవారి గరుడోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్, ఎంపీ బీకే పార్థసారధి, నియోజకవర్గ టీడీపీఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డిలు ముఖ్యఅతిదులుగా హాజరవుతారన్నారు.

# సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మృతి

- నివాళులు అర్పించిన జడ్పిటిసి

అగళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి

మండల కేంద్రమైన అగళి ఎస్టీ కాలనీకి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తర్కారి రంగనా థప్ప (58) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉమేష్ రంగనాథప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షు లు భూతరాజు సైతం మృతు ని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. మృతుడు రంగనాథప్ప నిరంతరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటు పడ్డారని అతను లేనిది పార్టీకి తీరని లోటు అన్నారు.

# రీ సర్వే ర్యాలీ

రామగిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

మండల కేంద్రమైన రామగిరిలో భూ రీ సర్వేపై శుక్రవారం ర్యాలీ, గ్రామ సభ నిర్వహించారు. ఇన్‌చార్జ్ తహశీల్దార్ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ శంకర్, ఆర్ఐ పురుషోత్తం, సర్వేయర్ పద్మ, వీఆర్ఓ ముత్యాలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి రైతులతో మాట్లాడారు. రీ సర్వేకు రైతులందరు సహకరించాలన్నారు. జనవరి 2 నుంచి నాల్గవ దశ రీ సర్వే ప్రారంభమవుతుందని, రామగిరి రెవెన్యూ గ్రామాలలో రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు వారి సంబంధించిన భూ రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు తెలిపారు.

# ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసిన తహసిల్దార్, ఏఓ

అమరాపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపులను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాల మేరకు అమరాపురం తహసీల్దార్ లక్ష్మీనరసింహం, మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ లను వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగే ఎరువుల వివరాలతో పాటు, అంజనాద్రి ఫర్టిలైజర్ షాప్ మరియు ఇతర ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఆయాషాపుల్లో స్టాక్ వివరాల రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు ఎరువుల సమస్య రాకుండా ప్రత్యేక దృష్టి సారించినట్లు వారు పేర్కొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు ఎంఎస్‌రాజును సన్మానించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్

అగళి, డిసెంబర్26 ప్రభాతవార్త



జిల్లా అధ్యక్షులు ఎంఎస్.రాజును సన్మానిస్తున్న మార్కెట్‌యార్డు డైరెక్టర్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆశీస్సులతో ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు జిల్లా టిడిపి పదవి వరించింది. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారిని మడకశిర మార్కెట్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు సర్పంచ్ సన్నమ్మ రంగప్పలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఘనంగా సన్మానించారు. పార్టీకి నిబద్ధతతో అంకితభావంతో కష్ట కాలంలో ఉన్నప్పుడు పనిచేసినందుకు అతని వద్దకు పదవులు వెతుక్కుంటూ వస్తున్నాయని వీరు అన్నారు.

# మండల పూజను హోరెత్తించిన అయ్యప్పలు

-వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప కుటుంబ సభ్యులు

-భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన...నిమ్మల కిష్టప్ప

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త



పడి పూజలు నిర్వహిస్తున్న గురుస్వామి

గోరంట్ల పట్టణంలోని చంద్రశేఖర్ థియేటర్ వద్ద గల అయ్యప్ప సన్నిధానంలో గురుస్వామి ఎంకె ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీఅయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉదయం పడి పూజతో పాటు హోమాలు నిర్వహించారు. ఈ మండల పడి పూజా కార్యక్రమానికి మాజీ ఎంపి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప దంపతులు ఆయన కుమారుడు నిమ్మల అంబరీష్ దంపతులు హాజరై పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకల నేపథ్యంలో హాజరైన భక్తులకు నిమ్మల కిష్టప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పడిపూజ కార్యక్రమాన్ని కట్టా రామచంద్ర, కట్ట నారాయణ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల నేపథ్యంలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వామి మూలవిరాట్టును ప్రత్యేకంగా అలంకరించి గ్రామ వీధుల గుండా కోలాటాలు, చెక్కభజనలు, అయ్యప్పస్వామి భక్తి పాటల మధ్య అయ్యప్పల నృత్యాల మధ్య ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ నారాయణస్వామి, అన్నపూర్ణ ఆదినారాయణ, డీలర్ రమేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన వారికి పార్టీలో పెద్దపీట

గుంతకల్లు, డిసెంబర్ 26 ప్రభాతవార్త



పార్లమెంట్ కమిటీ సభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. నియోజకవర్గం నుండి పార్లమెంట్ కమిటీకి ఎన్నికైన వారిని శుక్రవారం శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుమ్మనూరు వెంకటేష్, ఎస్.బద్రివలి, కమిటీ కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్.ఆనంద్ గోపాల్, అధికార ప్రతినిధిగా ఆటో ఖాజా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ కష్టపడిన వారికి పార్టీలో ఖచ్చితంగా సముచిత స్థానం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేమన్న విగ్రహానికై....టిడిపి నేత నీలకంఠారెడ్డి రూ.30 వేల విరాళం

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న దాత నీలకంఠారెడ్డి

గోరంట్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం మలుపు వద్ద నూతనంగా ఏర్పాటుచేస్తున్న యోగివేమన విగ్రహం కోసం తన వంతు బాధ్యతగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రయ్యగారివల్లి గ్రామానికి చెందిన నీలకంఠారెడ్డి 30 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహం ఏర్పాటు స్థలంలో మండల రెడ్డి సంఘం నాయకుల ఆధ్వర్యంలో నీలకంఠారెడ్డి వారికి అందజేసి తన సామాజిక వర్గంపై ఉన్న మమకారాన్ని యోగివేమనపై ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ రాజారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, భూమిరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, పాల్గొన్నారు.

# జీనం నరేష్‌ను సన్మానించిన మైనార్టీలు

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త



జిల్లా కార్యదర్శిని సన్మానిస్తున్న మైనార్టీ నేత

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇటీవల విడుదల చేసిన పార్లమెంట్ జిల్లా కమిటీలో భాగంగా హిందూపురం పార్లమెంట్ జిల్లా కార్యదర్శిగా మాజీ సర్పంచు బోయ నరేష్‌కుమార్‌ను నియమించడంతో ముస్లిం మైనార్టీలు శుక్రవారం ఆయన స్వగృహంలో ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, డిపి సలీమ్, కలీమ్ ఖాన్, డిపి రియాజ్, అన్వర్‌సాబ్, బాబా ఫక్రుద్దీన్, సిరాజ్, బాబు, అగవలి, పిల్లూ ఫక్రుద్దీన్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుత్తి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన దృశ్యం

క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని ప్రార్థన నిమిత్తం వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి (60) అనారోగ్య కారణంగా మృతి చెందాడు. లచ్చాను పల్లి రోడ్డులో ఉన్న ఓ ప్రార్థనా మందిరానికి ఇతడు ప్రార్థనల నిమిత్తం వచ్చాడు. ప్రాంగణంలో మూర్ఛ వ్యాధితో కింద పడిపోయాడు. దీంతో అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించగా అక్కడ మృతి చెందాడు. కాగా మృతుని వివరాలు తెలియ రాలేదు. ఈ సంఘటనపై పోలీసులు పంచనామా నిర్వహించారు.

# రైల్వే డైరెక్టర్ గా గొట్టుగురికి లక్ష్మీనారాయణ

రొళ్ల డిసెంబర్26 ప్రభాతవార్త:



లక్ష్మీనారాయణ

మండలంలోని గొట్టుగురికి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరెడ్డి, గోవిందరాజు, సోదరులు లక్ష్మినారాయణను బెంగుళూరు విభాగపు రైల్వే సమాలోచన సమితి డైరెక్టర్ గా నియమించినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు. కర్ణాటక మధుగిరి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలో చురుకుగా పనిచేయడంతో ఆయన సేవలను గుర్తించి కేంద్ర రైల్వే సహాయ శాఖ మంత్రి సోమన్న ప్రత్తిపాదన మేరకు లక్ష్మి నారాయణకు ఈ పదవి దక్కిందని అతని సోదరులు వెంకటరెడ్డి, గోవిందరాజు లు తెలిపారు.బెంగుళూరు విభాగపు రైల్వే సమాలోచన సమితి డైరెక్టర్ గా లక్ష్మినారాయణ నియామకానికి కృషి చేసిన రైల్వే సహాయ శాఖ మంత్రి సోమన్న, బిజెపి ప్రముఖ నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

